ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 30 వ తేదీ నుండి ప్రతిస్టాత్మకంగా నిర్వహిస్తోంది. రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ఆరోగ్య సంబంధిత ఫథకాలు పై అవగాహన పెంచడానికి రాష్ట్రవ్యాప్తంగా విలేజ్ హెల్త్ క్లినిక్(VHC)/అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) పరిధిలో వైద్య శిబిరాలను నిర్వహించేందుకు రూపొందించబడిన ఒక సమగ్ర కార్యక్రమం.

వాలంటీర్ తన క్లస్టర్ పరిధి లో ఉన్న ప్రతి ఇంటిని వైద్య శిబిరానికి ముందు 2 సార్లు సందర్శించాలి.శిబిరం యొక్క 15 రోజుల ముందు మొదటిసారి(గ్రామీణ ప్రాంతాల్లో) శిబిరం యొక్క 20 రోజుల ముందు (పట్టణ ప్రాంతాల్లో) మరియు శిబిరానికి 7 రోజుల ముందు రెండవసారి సందర్శించాలి.

**ప్రీ-విజిట్: (గ్రామీణ ప్రాంతాల్లో శిబిరానికి 15 రోజులు ముందు మరియు పట్టణ ప్రాంతాల్లో శిబిరానికి 20 రోజుల ముందు).**






- వాలంటీర్ యాప్‌లో వాలంటీర్ లాగిన్ అయిన తర్వాత ఆరోగ్య సురక్ష అనే టాబ్ కనిపిస్తుంది, దయచేసి దానిపై క్లిక్ చేయండి.తరువాత వాలంటీర్లు ప్రీ-విజిట్ మరియు పోస్ట్-విజిట్ వంటి రెండు ఆప్షన్ లు చూడవచ్చు
- షెడ్యూల్ ప్రకారం, పట్టణ ప్రాంతం నందు 20 రోజులు మరియు గ్రామీణ ప్రాంతం నందు 15 రోజులకు ముందు క్యాంప్ తేదీ పైన పేర్కొన్న విధంగా వాలంటీర్ క్యాంపు తేదీకి ముందు ప్రీ-విజిట్‌పై క్లిక్ చేయాలి.







- దయచేసి గృహ IDని ఎంచుకోండి మరియు పైన చూపిన విధంగా అన్ని ప్రశ్నలను పూరించండి.







- సిటిజెన్స్ అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన తర్వాత వాలంటీర్ సంబంధిత హౌస్ హోల్డ్ నుండి ఒకరితో EKYC తీసుకోవాలి.




❖ ANM ఇంటిని సందర్శిస్తారని మరియు రక్తపోటు, బ్లడ్ షుగర్ మరియు ఇతర పరీక్షలు వంటి అవసరమైన ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తారని వాలంటీర్ గృహానికి వెళ్లినపుడు సిటిజన్స్ కి తెలియచేయాలి.

❖ వాలంటీర్ వైద్య శిభిరానికి సంబందించి నిర్ణీత తేదీన సంబంధిత వైద్యులు వారిని చెక్ అప్ చేసి, అవసరమైన ఆరోగ్య సంబందిత మందులను అందిస్తారని ప్రజలకు సమాచారాన్ని తెలియచేయాలి

❖ హౌస్ హోల్డ్ లో ని అందరి చేత ఆరోగ్య శ్రీ సిటిజన్ యాప్ని డౌన్‌లోడ్ చేపించి ,సిటిజెన్ ఓపెన్ చేశారని వాలంటీర్ నిర్ధారించుకోవాలి.